
యూనిట్ 1

# 3. ఆడుకుందాం!



మస్తాన్, రహీం, లత, కమల, జాని, గిరి ఆటలాడడానికి మైదానానికి వెళ్లారు. అక్కడ ఇంకా చాలామంది పిల్లలు ఉన్నారు. వాళ్లంతా రకరకాల ఆటలు ఆడుతున్నారు. వారు ఏయే ఆటలు ఆడుతున్నారో చూద్దామా!



- పై చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారు?
- మీరూ ఈ ఆటలే ఆడతారా? మీరు ఏయే ఆటలు ఆడతారు?
- ఆటలంటే ఎవరికైనా చాలా ఇష్టం కదా! మరి ఆటలు ఎందుకు ఆడాలి?



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

ఆటలు ఆడడంవల్ల మనకు ఆనందం కలుగుతుంది. శరీరానికి చక్కని వ్యాయామం కలుగుతుంది. ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. సహకారం, కలిసి పనిచేయడం వంటివన్నీ నేర్చుకోవచ్చు.



## ఆటలు – రకాలు

ఆదివారంనాడు గిరి ఇంట్లోనే వాళ్ల అక్కతో, చెల్లితో రకరకాల ఆటలు ఆడాడు. మస్తాన్ తన స్నేహితులతో కలిసి ఆటస్థలంలో రకరకాల ఆటలు ఆడాడు.

గిరి ఏయే ఆటలు ఇంట్లో ఆడి ఉండవచ్చు? మస్తాన్ ఏయే ఆటలు ఆటస్థలంలో ఆడి ఉండవచ్చు? జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఇంటిలో ఆడుకునే ఆటలు | ఆట స్థలంలో / ఆరుబయట ఆడుకునే ఆటలు |
|---|---|
| | |

© SCERT not to be republished








ఇంట్లో ఆడుకునే ఆటలు, ఆరుబయట ఆడుకునే ఆటల పట్టిక తయారు చేశారు కదా! మరి మీ అమ్మ, నాన్న, నానమ్మ, తాతయ్యలు వాళ్ల చిన్నతనంలో ఇవే ఆటలు ఆడేవారా? వాళ్లు ఆడిన ఆటలు ఏవి? తెలుసుకొని రాయండి.

| మీరు ప్రస్తుతం ఆడే ఆటలు | తాతయ్య, నానమ్మలు చిన్నతనంలో ఆడిన ఆటలు |
|---|---|
| | |

- మీ తాతయ్య వాళ్లు ఆడిన ఆటల్లో మీరు ఆడే ఆటలు ఏమేమి ఉన్నాయి?
- మీ తాతయ్య, అమ్మ, నాన్నలు వారి చిన్నతనంలో ఆడిన ఆటల్లో ఇప్పుడు మీరు కూడా ఆడుతున్న ఆటలు ఏవి? మీరు ఆడని ఆటలేవి?

కింది చిత్రాలను చూడండి. వీటిని ఆడడానికి ఏయే ఆటవస్తువులు అవసరమవుతాయో రాయండి. అట్లాగే వాటిని ఎక్కడ ఆడతారు? ఇంట్లోనా?  ఆరుబయటా?  కింది పట్టికలో రాయండి.

| ఆటలు | ఆట వస్తువులు |  ఎక్కడ ఆడతారు  |
|---|---|---|
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |

© SCERT not to be republished




## రకరకాల ఆటలు

మీరు రకరకాల ఆటలు ఆడుతూంటారు కదా! వీటిలో కొన్నింటిని ఒక్కరే ఆడుతుంటారు. మరికొన్ని ఆటలను తోటివారితో కలిసి ఆడుతారు. ఇంకా కొన్ని ఆటలను ఎక్కువమంది కలిసి ఆడుతారు. ఇలాంటి ఆటల వివరాలు జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఒక్కరే ఆడే ఆటలు | ఇద్దరు కలిసి ఆడే ఆటలు | ఎక్కువమంది కలిసి ఆడే ఆటలు |
|---|---|---|
| | | |

## ఆటవస్తువులు




శివ, నిఖిల్, అజిత్‌లు సాయంత్రం క్రికెట్ ఆడుకోడానికి వెళ్లారు. ఇందుకోసం బ్యాటు, బంతి, వికెట్లను తమ వెంట తీసుకొని వెళ్లారు. ఇలా మీరు ఆడుకునే కొన్ని ఆటలకు ఆటవస్తువులు కావాలి కదా? అలాగే కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువుల అవసరం లేదు. దాగుడుమూతలు ఆడడానికి ఎలాంటి ఆటవస్తువులు అవసరం లేదు.


ఇలా ఆటవస్తువులు అవసరం లేని ఆటలు ఏవి? ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు ఏవి? పట్టికలో రాయండి.

| ఆటవస్తువులు అవసరం లేని ఆటలు | ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు |
|---|---|
| | |

© SCERT not to be republished







## ఆటలు – నియమాలు

రాము, జాని, గోపి, శ్రీను, మురళి, మస్తాన్ కబడ్డీ ఆడుతున్నారు. ఆట మధ్యలో అందరూ గొడవపడ్డారు. ఆటలో చేసిన తప్పులమీద వాదం జరిగింది. ఆట ఆగిపోయింది. మురళి, జానీ, మస్తాన్ ఆట ఆడమని ఇంటికి వెళ్లిపోయారు.

### ఆలోచించి చెప్పండి.

- పిల్లలు ఆటను మధ్యలో ఎందుకు ఆపేశారు?
- ఆటల్లో గొడవలు లేకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఆలోచించండి.

### మీకు తెలుసా?



కొన్ని ఆటలను జంతువుల సహాయంతో ఆడతారు. పోలో ఆటలో ఆటగాళ్లు గుర్రాలపై స్వారీచేస్తూ బంతిని బ్యాట్‌తో కొడుతూ ఆడతారు.

ఏ ఆటకైనా నియమాలు ఉంటాయి. నియమాల మేరకే ఆటలు ఆడాలి. ఆటలు ఆడేటప్పుడు నియమాలను అతిక్రమించరాదు. ఆటలలో ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోతారు. మనం ప్రతిరోజూ తప్పక ఆటలు ఆడాలి. ఆటలాడితే ఆరోగ్యంగా ఉంటాం. స్నేహితులు పెరుగుతారు.




ఆ రోజు నవంబర్ 14, బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆటల పోటీలు పెట్టారు. పరుగుపందెంలో గోపి అందరికన్నా వేగంగా పరుగెత్తి మొదటి బహుమతి పొందాడు. పాఠశాలలోని పిల్లలు, ఉపాధ్యాయులు గోపిని అభినందించారు.

- మీ పాఠశాలలో బాగా ఆటలు ఆడేవాళ్లను ఎప్పుడెప్పుడు అభినందించారు?
- ఆటలలో గెలిచిన జట్టును ఏమని అభినందిస్తారు?

### కీలకపదాలు

| | | |
|---|---|---|
| 1. రకరకాల ఆటలు | 2. ఇంట్లో ఆడుకునే ఆటలు | 3. బయట ఆడుకునే ఆటలు |
| 4. ఆటవస్తువులు | 5. నియమాలు | 6. జట్లలో ఆడే ఆటలు |
| 7. ఒక్కరు ఆడే ఆటలు | 8. ఇద్దరు కలిసి ఆడే ఆటలు | 9. గెలుపు–ఓటమి |
| 10. ఆటల పోటీలు | | |

© SCERT not to be republished




## మనం నేర్చుకున్నవి

- ★ ఆటలు ఆడడంవల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఆనందం కలుగుతుంది. స్నేహం పెరుగుతుంది.
- ★ ఆటలు ఎన్నో రకాలు – ఒక్కరే ఆడేవి, జట్లుగా ఆడేవి; ఇంట్లో ఆడేవి, బయట ఆడేవి.
- ★ ఒకప్పటికీ, నేటికీ ఆటలలో ఎన్నో మార్పులు వచ్చాయి. నేడు అనేక కొత్త ఆటలు వచ్చాయి.
- ★ కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువులు అవసరం. కొన్నిటికి అవసరం లేదు.
- ★ ఆటలలో గెలుపు–ఓటములను సమానంగా తీసుకోవాలి.
- ★ ఆటలు నియమాల ప్రకారం ఆడాలి.

## ఇవి చేయండి





### విషయావగాహన

1. ఆటలు ఎందుకు ఆడాలి?
2. బంతితో ఆడే కొన్ని ఆటల పేర్లు రాయండి.
4. ఖోఖో ఆటకి, క్రికెట్ ఆటకి మధ్యగల భేదాలను చెప్పండి. రాయండి.
5. మీరు ఇంట్లో ఆడే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
6. మీరు ఆటస్థలంలో ఆడుకొనే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
7. క్రికెట్, ఖోఖో వంటి ఆటలను ఆరుబయట ఆడతాం. ఎందుకంటే ................



### సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మీ తరగతిలోని మిత్రులకు ఏయే ఆటలు ఇష్టమో అడగండి. వాటి వివరాలు పట్టికలో రాయండి.


| | పేరు | ఇష్టమైన ఆటలు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |

ఎక్కువమంది ఇష్టపడే ఆటలు ఏవి?

2. వివిధ రకాల ఆటలకు సంబంధించిన చిత్రాలను దినపత్రికలనుంచి సేకరించండి. స్క్రాప్ పుస్తకంలో అతికించండి. వాటి పేర్లు రాయండి. అవి ఆడడానికి ఏయే ఆటవస్తువులు కావాలో పేర్లు రాయండి.

©SCERT not to be republished









## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలను మీ నోటు పుస్తకంలో గీయండి. రంగులు వేయండి.








## ప్రశంస

1. మీ బడిలో బాగా ఆటలు ఆడేవాళ్లు ఎవరు? వారు ఎప్పుడైనా గెలిచినప్పుడు మీరు ఏమని అభినందిస్తారు?
2. ఆటల్లో గెలుపొందినవాళ్లను చూసి మనం ఏం నేర్చుకోవాలి? అట్లాగే ఓడిన వాళ్లను చూసి కూడా మనం ఏం నేర్చుకోవచ్చు?



## ప్రశ్నించడం

1. పిల్లలు ఆటస్థలంలో కబడ్డీ (చెడుగుడు) ఆడుతున్నారు. ఇంతలో వాళ్ల మధ్య గొడవ మొదలైంది. ఇంతలో అక్కడికి ఉపాధ్యాయుడు వచ్చాడు. ఆయన వాళ్లను ఏం అడిగి ఉండవచ్చు? పిల్లలు ఏం సమాధానం చెప్పి ఉంటారు. మీరైతే ఏ ప్రశ్నలు అడుగుతారు?




## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | వివిధ రకాల ఆటలను గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 2. | ఇంట్లో ఆడే ఆటలు, ఆరుబయట ఆడుకొనే ఆటలేవో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఎవరికి ఏ ఏ ఆటలు ఇష్టమో వివరాలు సేకరించగలను. పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఆటవస్తువుల చిత్రాలు గీయగలను. | ఔను / కాదు |
| 5. | ఆటలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ